(179) 1804 1982

తెలంగాణ ప్రభుత్వం

ప్రధాన పరిపాలన (అధికార భాష ) శాఖ

మే.మెా. సెం. 9335/అ.భా /2016 తేదీ:28.03.2018

విషయము : అధికార భాష - తెలుగు / ఉర్దూ - అమలు గురించి ఆదేశాలు - జారీ.

నిర్దేశము : 1. యూ.ఓ.నోట్.సెం. 9335/అ.భా /2016-1, తేదీ: 07.10.2016

2.యు.ఓ.నోట్.సెం . 9335/అ.భా /2016-3 ,తేదీ: 27.10.2017.

3.మేమో .సెం . 9335/అ.భా /2016-5 ,తేదీ:18.01.2018.

****

తెలంగాణ అధికార భాషా చట్టం 1966, ప్రకారముగా పై నిర్దేశములో అధికార భాషలైన తెలుగు మరియు ఉర్దూ అమలుకై కొన్ని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అధికార భాష చట్టం ప్రకారం రాష్ట్రంలో అన్ని జిల్లాలలో తెలుగు అధికార భాషగా ఉండవలెను మరియు ఉర్దూ భాష రెండవ అధికార భాషగా ఉండవలెనని పేర్కొంటూ అధికార భాషల అమలు కొరకు ఈ క్రింది ఆదేశాలు పునరుద్ఘాటించడమైనది.

1. ప్రభుత్వ పధకాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, నామ ఫలకాలు తప్పనిసరిగా తెలుగు మరియు ఉర్దూ భాషలలో ఉండవలెనని ప్రభుత్వ శాఖలను మరియు శాఖాధిపతుల ను కోరడమైనది .
2) హాజరు పట్టికలు తెలుగులో వ్రాయవలెను మరియు సంతకాలు, సెలవు చిట్టీలు తెలుగులోనే వ్రాయవలెను.
3) నామఫలకాలలో అధికారుల పేర్లు, హోదా తెలుగు మరియు ఉర్దూ లో వ్రాయవలెనని కోరడమైనది.

అధర్ సిన్హా

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ( రాజకీయాలు & సేవలు )

టు

అందరు ప్రభుత్వ శాఖాధిపతులు ,

అన్ని జిల్లా కలెక్టర్లు

// ఉత్తర్వుల మేరకు జారి చేయడమైనది //

విభాగాధికారి

Endt No. RC/ENC/AW/G1/Misc/2018 Dt: 23.04.2018

దీని ప్రతిని ముఖ్య ఇంజనీర్లు / పర్యవేక్షక ఇంజనీర్లు / కార్యనిర్వాహక ఇంజనీర్ల వారికి తగు చర్య నిమిత్తం పంపడమైనది.

దీని ప్రతిని ఉపకార్యనిర్వాహక ఇంజనీరు (computers) డిపార్ట్మెంట్ వెబ్ లో ఉంచవలసిందిగా ఆదేశించడమైనది.

for Engineer-in-Chief (Admn. Wing)
Irrigation & CAD Department
Hyderabad-500 082., Telangana

23/4/18